# 15th Meeting of the Working Mechanism for Consultation & Coordination on India-China Border Affairs

June 24, 2020

# భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై 'వర్కింగ్ మెకానిజమ్ ఫర్ కన్సల్టేషన్ & కోఆర్డినేషన్' 15వ సమావేశం

జూన్ 24, 2020

1. భారత్-చైనా సరిహద్దు వ్యవహారాల(డబ్ల్యూఎంసీసీ)పై వర్కింగ్ మెకానిజమ్ ఫర్ కన్సల్టేషన్ & కోఆర్డినేషన్ 15వ సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 24 జూన్ 2020న జరిగింది. భారత ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి (తూర్పు ఆసియా) సారథ్యం వహించారు. చైనా ప్రతినిధి బృందానికి చైనా విదేశీ వ్యవహారాల శాఖలోని బౌండరీ & ఓషియానిక్ విభాగం డైరెక్టర్ జనరల్ సారథ్యం వహించారు.

2. భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లోని పరిణామాలపై, మరీ ముఖ్యంగా తూర్పు లద్దాఖ్‌లోని పరిస్థితిపై ఇరు వర్గాలు కూలంకషంగా చర్చించాయి. జూన్ 15న గాల్వాన్ లోయలో హింసాత్మక బాహాబాహీ కారణంగా సైనికుల మరణాలకు దారితీయడం సహా తూర్పు లద్దాఖ్‌లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై భారత్ ప్రతినిధి బృందం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఇరు పక్షాలు కూడా లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ)ను ఖచ్చితంగా గౌరవించడం అలాగే గుర్తించాల్సిందేనని ఉద్ఘాటించింది.

3. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి మరియు చైనా స్టేట్ కౌన్సిలర్ మరియు విదేశాంగ మంత్రి గౌరవనీయ వాంగ్ యీ మధ్య గత వారంలో జరిగిన సంభాషణను ఇరు పక్షాలు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నాయి. అలాగే జూన్ 6న సీనియర్ కమాండర్లు బలగాల ఉపసంహరణ, ఉద్రిక్తతల తగ్గింపునకు వీలుగా కుదర్చుకున్న ఒప్పందాన్ని నిజాయితీగా అమలు చేయాల్సిందేనని పునరుద్ఘాటించాయి. ద్వైపాక్షిక ఒప్పందాలు మరియు ప్రోటోకాల్స్‌కు అనుగుణంగా ఈ అవగాహన ఒప్పందాన్ని అమలు చేయాలని ఇరు ప్రతినిధి బృందాలు అంగీకరించాయి. దీనివల్ల సరిహద్దు ప్రాంతాల్లో శాంతి మరియు ప్రశాంతత నెలకొనడంతో పాటు ఉభయ దేశాల మధ్య సరిహద్దు బంధం వృద్ధి చెందడానికి

దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డాయి. ఈ నేపథ్యంలో జూన్ 22న జరిగిన రెండవ విడత సీనియర్ కమాండర్ల సమావేశంలో చర్చించిన అంశాలను కూడా వారు ప్రస్తావించారు.

4. ప్రస్తుత పరిస్థితులను శాంతియుతంగా పరిష్కరించుకోవడం కోసం డబ్ల్యూఎంసీసీ కార్యాచరణతో సహా దౌత్య మరియు మిలిటరీ ఉభయ స్థాయిల్లో కమ్యూనికేషన్‌ను కొనసాగించాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.

**న్యూఢిల్లీ**
**జూన్ 24, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.